LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

తొలిప్రచురణ: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి:74 సంచిక:31 1.8.2003 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

# నింగి కెగిసిన నెల్లూరు కీర్తి బావుటా

ప్రతిష్ఠాత్మకమైన రామన్‌మెగసెసె అవార్డు ఈసారి శ్రీమతి శాంతాసిన్హాకు లభించింది. సామాజిక సేవా రంగాలలో నోబుల్ పురస్కారం వంటిదిది. బాలకార్మికుల జీవనోద్ధిపానికి శ్రీమతి శాంతా సిన్హా చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించారు. గత పన్నెండేళ్లుగా ఆమె ఈ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పసితనంలోనే వివిధ కారణాల వల్ల విద్యకు దూరమైన బాల బాలికలను గుర్తించి, చేరదీసి, పాఠశాలలకు పంపడం ఆమె కార్యక్రమం. తమ తాత స్వర్గీయ మామిడిపూడి వెంకట రంగయ్య పేరిట ఒక ఫౌండేషన్ ఏర్పరచి; దాని సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారామె.



శ్రీమతి శాంతా సిన్హా- నెల్లూరు ఆడపడచు. ఆమె తాత -మామిడిపూడి వెంకట రంగయ్యగారు ప్రతి నెల్లూరీయుడూ గర్వపడదగిన మహామనీషి. చారిత్రక పరిశోధనలో అంతర్జాతీయ ఖ్యాతి వార్జించిన వారాయన. ఆమె తండ్రి మామిడిపూడి ఆనందం రాజ్య సభ సభ్యుడుగా వుండినారు. ఆమె తండ్రి సోదరుడు మామిడిపూడి పట్టాభిరాం- "హిందు" దిన పత్రిక సహాయ సంపాదకుడుగా విఖ్యాతి నందిన పాత్రికేయుడు. ఆమె భర్త అజయ్ సిన్హా వామపక్ష ఉద్యమా లలో గణుతికెక్కినవారు. ఆమె అత్త శ్రీమతి రాజ్యం సిన్హా సైతం సుప్రసిద్ధురాలే. రాజ్యం సిన్హా గారికి, జమీన్‌రైతుకు చాలా సన్నిహిత సంబంధాలుండేవి.

ఒక నెల్లూరు ఆడపడచు అంతర్జాతీయ పురస్కారం అందుకోవడం ప్రతి నెల్లూరీయుడికి ఆనంద దాయకం. నెల్లూరు కీర్తిని నింగికి ఎగుర వేసిన శాంతాసిన్హా గారికి మా మనఃపూర్వక అభినందనలు.

# పుష్కరాలకెందుకు ప్రచారం?

గోదావరి పుష్కరాలు రంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. అటు మహారాష్ట్ర లోని నాసిక్, ఇటు ఆంధ్రలోని రాజమండ్రి భక్తజన ప్రవాహంతో మునగానాం, తేలానాంగా వున్నాయి. ఆంధ్రలో రోజుకి పాతిక లక్షల మంది వరకు పుష్కర స్నానాలు చేస్తున్నారని అంచనా. మొత్తం పూర్త య్యేనాటికి మూడున్నర కోట్ల మంది గోదావరిలో మూడు మునకలేస్తారని అంచనా! ఈ సంఖ్య రాష్ట్ర జనాభాలో దాదాపు సగం. ప్రజలలో పాపాల పట్ల భయం, పాప ప్రక్షాళనకు ఆరాటం ఎంత ప్రగాఢంగా వున్నాయో ఈ సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు.

పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నది. సాధారణంగా రాజమండ్రి, భద్రాచలాలకు మాత్రం పరిమితం

తరువాయి 7వపేజీలో

## సోనియాకు పిలుపు

జమీన్‌రైతు పత్రిక అతి త్వరలో 75 సంవత్సరంలో అడుగిడబోతున్నది. ఒక తెలుగు పత్రిక 74 సంవత్సరాల పాటు నిరంతరంగా ప్రచురణను నోచుకోవడం అబ్బురమే కాదు-



అరుదు కూడా! మరే తెలుగు పత్రికకూ దక్కని అదృష్టం ఇది. ఈ విశిష్ట చారిత్రక ఘటనను వైభవోపేతంగా నిర్వహించాలన్నది మా సంకల్పం. సందర్భ స్థాయికి తగిన అతిథులను ఆహ్వానిం చాలన్నది కోరిక. ఆ దృష్టితోనే ఏఐసిసి అధ్యక్షు

తరువాయి 7వపేజీలో

# సమర్థుడికే పిసిసి సారథ్యం!

కొత్త పిసిసి అధ్యక్షుడి నియామక ప్రతిపాదన క్లైమాక్స్‌కు చేరుకున్నది. ఏడాదికి పైనుంచి రేపు, మాపు అంటూ వెనక్కు నెడుతూ వచ్చిన ఈ నిర్ణయాన్ని ఇక ఎంత మాత్రం నాన వేయలేమనే నిజం అధిష్టానానికి కూడా అర్థమైనట్లే కన్పిస్తుంది. ఏఐసిసి ఆంధ్ర పరిశీలకుడు గులాం నబీ అజాద్ విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చారు. ఆయన వచ్చినప్పటి నుంచి వందలాదిగా నేతలు వచ్చి కలుస్తున్నారు. తమ వాదనలు, కోరికలు, ఇష్టాలు, అయిష్టాలు వెళ్ళ గ్రక్కుతున్నారు. సిఎల్పి నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇటీవలనే ఢిల్లీ వచ్చి, అందర్నీ కలిసి వెళ్లారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. కాబట్టి నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు అక్కడే వుంటున్నారు. కొత్త పిసిసి సారథ్యం వీరిద్దరిలో ఒకరికి దక్కవచ్చు నన్నది వూహ. మొన్న 23తేది ఏఐసిసి నేత ఆస్కార్ ఫెర్నాండెజ్ జరిపిన ఎయిడ్స్ నిరోధ సదస్సు కోసం ఆంధ్ర నుంచి డజను మంది ఎమ్మెల్యేలు వచ్చారు. వారిలో అధికభాగం వైఎస్ అనుకూల వాదాన్ని ఢిల్లీ పెద్దలకు విన్పించారు. సిఎల్పి ఉపనేత జెసి దివాకర రెడ్డి నేతృత్వంలో మరొక బృందం జనార్ధనరెడ్డికే అవకాశమివ్వాలని కోరింది. వీరిద్దరి పేర్లు మాత్రమే ప్రముఖంగా విన్పిస్తున్నప్పటికీ మరొక ప్రక్క ఇతరుల ప్రయత్నాలూ కొనసాగుతున్నాయి. వి.హనుమంతరావు

**ఢిల్లీ పెద్దలకు ఆంధ్ర ఎమ్మెల్యేల ముక్త కంఠం మొర!**

ఎక్కని గడప లేదు. ఎ.పి. భవన్‌లో ఎవరు ఎదురు వచ్చినా "మేడమ్ వద్దకు వెళ్ళి నాపేరు చెప్పు భాయ్" అని చేతులు పట్టుకొంటున్నారు. శివశంకర్ తనకు వచ్చేసినట్లేననే భావనతో వున్నారని వినికిడి. డి.శ్రీనివాస్, పొన్నాల లక్ష్మయ్య తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వీరందరి వాదన - ఈసారి తెలంగాణాకు అవకాశం ఇచ్చి తీరాలి అన్నది. టిఆర్ఎస్ నిర్వహిస్తున్న ప్రత్యేక తెలంగాణా ఉద్యమం నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకోవాలంటే తెలంగాణా నేతకే పిసిసి అప్పచెప్పాలన్నది వీరి వాదం. అయితే గత మూడేళ్ల నుంచి గద్దెపై వున్న సత్యనారాయణ రావు తెలంగాణా వాసేనన్న విషయం వీరు మర్చిపోతున్నారు. తెలంగాణా నుంచి వచ్చిన వాడ్ని పిసిసి నేతగా పెట్టినంత మాత్రాన తెలంగాణాలో కాంగ్రెస్ బలపడే పనైతే ఇప్పటికే అది జరిగిపోయి వుండాలి కదా?

ఈ వాదనలన్నీ కేవలం తమ పేర్ల పరిశీలనకు ముందుకు తెస్తున్నవే తప్ప, పార్టీ క్షేమం కోరినవి కావు. కాబోయే పిసిసి సారధికి వుండవలసిన ఏకైక అర్హత - చంద్రబాబుకు ధీటుగా నిలవగల్గడం మాత్రమే. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఎంతటి రాజకీయ టక్కుటమార విద్యలు ప్రదర్శిస్తాడో తెలిసిన సంగతే! మాయ వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెట్టి ; డబ్బు సంచులతో అభ్యర్థులకు వెయ్యేనుగుల బలం

తరువాయి 7వపేజీలో



# ఉచిత వైద్య శిబిరం

**కీ॥శే॥ పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి గారి**

వర్ధంతి సందర్భంగా 3.8.2003తేదిన

N.B.K.R. ప్రభుత్వ ఆసుపత్రి - వాకాడులో

రోటరీ క్లబ్, గూడూరు వారి ఆధ్వర్యంలో

ఉచిత నేత్ర వైద్య శిబిరం జరుపబడును.

కావున కంటి వ్యాధులు వున్నవారు

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరు

**ఎన్.బి.కె.ఆర్. విద్యా సంస్థలు**

వాకాడు - విద్యానగర్

# హమ్మో... ఇది ముష్కర స్నానం!

అది రాజమండ్రి - గోదావరి తీరం. 12ఏళ్లకొకసారి పుష్కరాల కోసం అశేష భక్త జనసందోహం గోదావరి తీరాన భక్తిప్రపత్తులతో బారులు తీరి ఉంది. పుష్కర వైభవ ప్రాభవానికి సకల దేవతాగణమే ఉబ్బితబ్బిబ్బవుతున్న వేళ.

బుధవారం మధ్యాహ్నం 12గంటల 59నిమిషాలకు బృహస్పతి సింహరాశిలోకి ప్రవేశించాడు. పుష్కరకాలం మొదలైంది. మన హైటెక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వంధిమాగధ బృందంతో, అంగరక్షకుల వలయంతో గోదావరి గట్టుకు చేరుకొని పుష్కర స్నాన కార్యక్రమానికి ఉపక్రమించాడు.

శాస్త్రిగారూ! నమస్కారం.

జై జన్మభూమి - జై తెలుగుదేశం - జై పుష్కర స్నానం.

నమస్కారం సార్!

పుష్కర స్నానం సకల శాప, పాప విమోచనం. గౌతమి మహర్షి గోహత్యా పాతకానికి విమోచనగా ఘోర తపస్సు చేసి శివుడి జటాజూటం నుంచి రప్పించిన గోదావరి నదీ స్నానం సర్వశాప, పాప హరణం. గతించిన పెద్దల సద్గతులకు సోపానం. రండి పుష్కర స్నానమాచరించి పెద్దల పేర్లతో తర్పణాలు వదలండి!

శాస్త్రి గారి ఆదేశంతో ముఖ్యమంత్రి గారు గోదావరిలో ముక్కు మూసుకొని మూడు మునకలేసి, దోసిలి పట్టాడు.



మీ తండ్రి గారి పేరు చెప్పండి సార్!

ఖర్జూరపు నాయుడు

సద్గతి ప్రాప్తిరస్తు!! పితృ దేవతా ప్రీత్యర్థం దీప నమస్కారం సమర్పయామి!! మళ్లీ మూడుసార్లు మునకేసి గట్టుకు చేరుకోండి సార్!

శాస్త్రి గారూ! మరికొంత మంది పెద్దలకు తర్పణాలు వదలాలి!

అలాగే కానీయండి సార్! పేర్లు చెప్పండి.

నందమూరి తారకరామారావు.

ఆయన మీకేమవుతారు.

పిల్లనిచ్చిన మామగారు!

తల్లితండ్రులకే తర్పణాలు వదలాలిసార్! మామగారికి అల్లుడు తర్పణం వదలడం శాస్త్ర విరుద్ధం.

తెలుసు స్వామీ! మా మామగారి చావుకు కారణమైన వారిలో నేనే ప్రథముణ్ణి. అందువల్ల ఈ పాతకం నుంచి నన్ను విముక్తి చేసే మంత్రం చదవండి!

జామాత పాపనివృత్తం! హత్యాపాతక వినాశనమ్! మూడు మునకలేసి గట్టుకు చేరండి.

మరి కొంత మందికి తర్పణాలు వదలాలి స్వామీ!!

పేర్లు చెప్పండి!!

14 వందల మంది రైతులు!

పేర్లు చెప్పగలరా?

చెప్పలేను స్వామీ! టోటల్‌గా నా కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు తర్పణాలు వదిలి నన్ను పాప విముక్తం చెయ్యండి!

అలాగే! 14వందల మంది రైతుల ఆత్మహత్యల పాప కారణ విమోచనం. మూడు మునకలేసి గట్టుకు చేరండి!

ఇంకా ఉన్నారు స్వామీ!

చెప్పండి.

18వందల మంది చేనేత కార్మికులు నా వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.

పేర్లు చెప్పగలరా?

చెప్పలేను స్వామీ! టోటల్‌గా చేనేత కార్మికులని చెప్పి పాపవిమోచనం చెయ్యండి!

అలాగే! 18వందల మంది చేనేత కార్మికుల ఆత్మహత్యల పాప కారణ విమోచనం - చంద్రబాబు తర్పణం సమర్పయామి. మూడు మునకలేసి గట్టుకు చేరండి!

శాస్త్రి గారూ! బాలింతల తిట్ల నుంచి విముక్తం చేసే మంత్రం చదవండి!

ఎందుకండీ!!

ఆడ పిల్ల పుడితే 5వేలు ఇస్తానని చెప్పి ఇవ్వలేక పోయాను. పచ్చి బాలింతల శాపంతో భవిష్యత్తు పుచ్చి పోతుందేమోనని భయం.

అలాగే! సార్! బాలింత శాప విమోచనార్థం పుష్కరస్నానం - నమస్కారం సమర్పయామి!

మరొక పాపం చేశాను స్వామీ!

చెప్పండి!!

విద్యా కమిటీ ఎన్నికల పేరుతో నా రాజకీయ స్వార్థం కోసం పాఠశాలలను రక్తపు ఏరులుగా, రాజకీయ రణ రంగ క్షేత్రాలుగా, మార్చేశా. ఆ పాప పరిహారం మంత్రం చదవండి.

విద్యారంగ భ్రష్టత్వ పాప పరిహారం పుష్కర స్నానం నమస్కారం సమర్పయామి! ఇక మూడు మునకలేసి గట్టుకు చేరండి.

స్వామీ!

చెప్పండి సార్! మీరు చేసిన పాపాలు ఇంకేమైనా వుంటే ఒకేసారి టోటల్‌గా చెప్పెయ్యండి - అన్నింటికీ కలిపి ఒకే మంత్రం చదివేస్తా!

జన్మభూమి పేరుతో నీతికి ఇక జన్మ లేకుండా చేశాను. నీరు-మీరు పేరుతో రాష్ట్రంలో బీరు, బ్రాండీ తప్ప నీళ్లే లేకుండా చేశాను. పచ్చదనం - పరిశుభ్రం పేరుతో పచ్చ చొక్కాలకే దోచి పెట్టేశాను. స్వర్ణాంధ్ర పేరుతో శుభ్రంగా 35వేల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్ర చేశాను. నాణ్యమైన కరెంట్ అంటూ బిల్లులు పెంచి, రాష్ట్రాన్ని చీకటి మయం చేశాను. ఎన్ని అబద్ధాలు చెప్పానో లెక్కలేదు. ఎన్ని హామీలు ఇచ్చి అమలు చేయలేదో అంతే లేదు. అందువల్ల అన్నింటికీ టోటల్‌గా పాపపరిహార మంత్రం చదవండి స్వామీ!

ఓకే! అలాగే సార్! తమ పదవీ కాలంలో చేసిన సర్వపాప శాపవిమోచనార్థం పుష్కర స్నానం, దీప నమస్కారం సమర్పయామి! ఇక మూడు మునకలేసి గట్టుకు చేరి పుష్కరుడికి హారతి ఇవ్వండి! గట్టిగా లెంపలేసుకోండి.

స్వామీ!

ఏం సార్? ఇంకేమైనా పాపాలు మిగిలి ఉన్నాయా?

మిగతా 7వపేజీలో

# కల్తీ పాపాలకు కల్తీలేని మాటలు!

జిల్లా రాజకీయ పెద్దలు పుష్కర స్నానాలు చేస్తే ఏ ఏ పాపాలకు పరిహారం కోరుతారో వూహించి పాఠకులకు తెలియజేసే చిలిపి ప్రయత్నం ఇది. నవ్వించడం తప్ప నొప్పించడం మా ఉద్దేశం కాదు. అర్థం చేసుకొని ఆనందిస్తారని భావిస్తాము. ఈ వారం చంద్రమోహన్‌రెడ్డితో మొదలు పెడుతున్నాము. పైవారం ఆనం వివేకానందరెడ్డి!

పాఠకులలో ఎవరైనా ఉత్సాహపడి ఇటువంటి చిలిపి వ్రాతలు వ్రాసి పంపితే - ప్రచురిస్తాము.

(సంపాదకుడు, జమీన్‌రైతు)

***

జిల్లా మంత్రి చంద్రమోహన్‌రెడ్డి గోదావరిలో పుష్కర స్నానానికి ఉపక్రమించాడు. పూజారికి నమస్కరించాడు.

ముందు ముక్కుమూసుకొని, నీళ్లలో మూడు మునకలేసి, దివంగత పెద్దల పేర్లు చెప్పి, నమస్కారం చేసుకోబాబు!

ఎలా మునగాలి స్వామీ?

అదేంటి నాయనా, నీళ్లలో మునగడం కూడా తెలియదా?

ముంచడమేగానీ, మునగడం తెలియదు స్వామీ!

అలాగా, అదిగో ఆ పక్కవాళ్లు మునుగుతున్నారు; చూసి అలాగే చేయినాయనా!

**పుష్కర పాప విమోచనావళి**

**వికటకవి**

అలాగే స్వామీ! ఒక్క నిమిషం గట్టు మీదకు పోయి వస్తా!

ఎందుకు నాయనా? కాలకృత్యాలు తీర్చుకోవడానికా?

కాదు స్వామీ! మా జిల్లా నుంచి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, సి.వి.శేషారెడ్డి, ఆనం వివేకానందరెడ్డిలలో ఎవరైనా వచ్చి వున్నారేమోనని.

ఏం నాయనా వారితో కలసి సహస్నానం చేస్తావా?

కాదు స్వామీ! నేను మునిగితే వాళ్లు నన్ను తిరిగి పైకి లేవనీయకుండా ముంచేస్తారేమోనని భయం.

సరేబాబూ! వాళ్లెవరూ రాలేదు కదా? ఇక స్నాన కార్యక్రమం ప్రారంభించి, తర్పణం వదలి మీ తండ్రిగారి పేరు చెప్పుకో!

సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి స్వామీ!

సద్గతి ప్రాప్తిరస్తు, తర్పణం సమర్పయామి! పుష్కర స్నానం ఆచరయామి! అయిపోయింది బాబూ! దక్షణ తాంబూలం ఇచ్చి తూర్పు తిరిగి నమస్కారం పెట్టి, ఇక గట్టెక్కండి!

స్వామీ!

ఏం నాయనా?

మా మేనమామ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి తర్పణాలు వదలాలి!

మామలకు, మేనమామలకు తర్పణాలు వదలడం శాస్త్ర విరుద్ధం బాబూ! వారి పట్ల ఏదైనా అపరాధం చేసి, వారి ఆత్మక్షోభించి వుంటే, చేసిన తప్పు చెప్పుకొని నీళ్లలో మూడు మునకలెయ్యండి.

ఏం లేదు స్వామీ! నాకు రాజకీయ భిక్ష పెట్టిన మేనమామ శ్రీనివాసులురెడ్డి కొడుకని కూడా చూడకుండా ప్రసన్నకుమార్‌రెడ్డికి మంత్రి పదవి పోయేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి విజయం సాధించా! అందుకు క్షోభించిన మా మేనమామ ఆత్మ శాంతి కోసం మంత్రం చదవండి!!

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆత్మ ప్రీత్యర్థం పుష్కర స్నానం ఆచరయామి! తూర్పు తిరిగి దండం పెట్టి ఇక గట్టెక్కు బాబూ!

స్వామీ!

ఏం బాబూ!

గోదావరి గట్టెక్కగలను గానీ, మా జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో కాలు పెట్టలేకున్నాను స్వామీ!

ఏం బాబూ! మోకాళ్ల నొప్పులా?

కాదు స్వామీ! మా పార్టీవారే నన్ను తమ నియోజకవర్గంలోకి రానీయడం లేదు.

ఏం బాబూ! నీకేమైనా అంటువ్యాధులు ఉన్నాయా??

అదేం లేదు స్వామీ! నన్ను అంటరాని రాజకీయవేత్తగా చూస్తున్నారు.

ఆ నియోజకవర్గాల పేర్లు చెప్పు నాయనా?

కావలి, అల్లూరు, కోవూరు, గూడూరు స్వామీ!

సరే బాబు! నీళ్లలో నాలుగు మునకలేసి, ఆ నియోజకవర్గాల పేర్లు చెప్పుకొని, నమస్కారం చేసుకో!



నిషిద్ధ నియోజకవర్గ ప్రవేశ ప్రాప్తిరస్తు - మనోవాంఛ ఫలసిద్ధిరస్తు. ఇక అయిపోయింది మీరు దయచేయండి బాబూ!

స్వామీ!

ఏం బాబూ! ఇంకేమైనా పాప శాపాలు వున్నాయా??

అవును స్వామీ!

త్వరగా చెప్పుకోనాయనా! నాకు అవతల చాలా మంది భక్తులున్నారు!

మా జిల్లాలో కల్తీ ఎరువుల కేసులో దోషులను రక్షించిన పాపం నుంచి విముక్తం కావాలి స్వామీ! మంత్రం చదవండి! మునుగుతా!

వద్దు బాబూ!

ఏం స్వామీ?

కల్తీ ఎరువుల పాప నిష్కృతికి నువ్వు మునిగితే మంత్ర పుష్కరజలాలు కూడా కల్తీ అయిపోతాయి.

మరి పాప పరిహారం ఎలా స్వామీ!

వచ్చే పుష్కరాల వరకు నువ్వు కల్తీ మాటలు చెప్పకుండా, నమ్మిన శాల్తీలను బోల్తా కొట్టించకుండా ఉంటే అప్పుడు పాప విమోచనం కోసం స్నానం చెయ్యాలి నాయనా!

అలాగే స్వామి, వస్తా! నమస్కారం!

బాబూ! మరి నా దక్షణో?

వచ్చే పుష్కరాల వరకు మీరు, నేను ఇలాగే వుంటే అప్పుడిస్తాను స్వామీ!

# శ్రద్ధాంజలి

జననం
18.8.1916



మరణం
27.7.2003

రిటైర్డ్ జిల్లా జడ్జి స్వర్గీయ వేమిరెడ్డి పోలారెడ్డి గారి భార్య
మా అభ్యున్నతికి కారకురాలు మా తల్లి

## శ్రీమతి వేమిరెడ్డి శ్రీదేవమ్మ గారు

మమ్ము దుఃఖ సాగరమునముంచి 27-7-2003 తేది ఆదివారం స్వర్గస్తురాలైనారు. వారి మరణం మాకు తీరనిలోటు.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్ధిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### పెద్దకర్మ

7-8-2003తేది గురువారం 3-6-225, హిమాయత్ నగర్ (పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎదురుగా)
హైదరాబాద్ - 500 029 (ఫోన్: 23224174) నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

**కుమారులు**

వేమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి (న్యూయార్క్, మునిసిపల్ కార్పొరేషన్)
వేమిరెడ్డి భాస్కరరెడ్డి (బ్యాంక్ ఆఫీసర్ న్యూయార్క్)
డాక్టర్ వేమిరెడ్డి నందకుమార్‌రెడ్డి (ప్రైవేట్ ప్రాక్టీషనర్, అమెరికా)
డాక్టర్ వేమిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి (సైకియాట్రిస్ట్, అమెరికా)
వేమిరెడ్డి బాలకృష్ణారెడ్డి (కార్పొరేషన్ బ్యాంక్, హైదరాబాద్)

| కుమార్తెలు | | అల్లుళ్ళు |
|---|---|---|
| డాక్టర్ రాజేశ్వరి దేవి (హిమాలయా ఇన్‌స్టిట్యూట్, రుషికేష్) | | |
| సరస్వతి | - | వి.బలరామిరెడ్డి (ఇంజనీర్, ట్రాన్స్‌కో) |
| పద్మావతి | - | పడాల రామిరెడ్డి (రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ) |
| ఊర్మిళ (లైబ్రేరియన్, ఉస్మానియా యూనివర్సిటీ) | - | వి.రామిరెడ్డి (ప్రొఫెసర్, లైబ్రరీ సైన్స్, సెంట్రల్ యూనివర్సిటీ) |
| మనోరమ | - | ఎం.వి.ఎస్.రెడ్డి (అమెరికా) |
| నిర్మల | - | పి.రంగారెడ్డి (ఫార్మాస్యూటికల్స్) |

మరియు మనుమలు, మనుమరాండ్రు

Published by N. [illegible] Prasad at Zaminryot Press, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore